# మా తాత

-వంగర లక్ష్మీకాంత్



తాత, ఆడ సూర్యుడు అగ్గి పుట్టిస్త రటగా'' ఎంకడు అన్నాడు.

సూరడు పొంగిపోతూ "ఔ" అన్నాడు.

''ఔనా?!'' శంకతో చూసినాడు శంకడు.

అట్లా మాట్లాడుకుంటూ దసరా పందిరంతా సాయంత్రం వరకు కలియతిరిగారు. అంతలో అమ్మవారి ఊరేగింపు బయలుదేరింది. పులివేషాలు!

సూర్యుడు భగభగమండుతూ తూరుపు కొండలు ఎక్కుతున్నాడు. పిల్లలు ఆదిక్కే చూస్తున్నారు. చూసి చూసి ఎంకడు "ఇంత ఎలుగు, అంత ఎండ యాడ నుండి వస్తుంది" అన్నాడు.

"ఆడు మండుతడు. అంతా ఎలుగవుతది". అన్నడు సూరడు.

"ఎవుడు మండుతడు? ఏడ మండుతడు? ఎట్ల ఎలుగౌతది?" సందేహించాడు శంకడు.

"పెద్ద ప్రమిదెట్టి, నూనేసి, ఇంతలావు వత్తేసి ఎలిగిస్తే; అంత మంటొచ్చి, ఇంత ఎండొస్తది" అని చేతులు చాపి చూపించాడు ఎల్లడు.

"ఎవుడు ప్రమిదెట్టె? ఎవుడు నూనోసె? ఎవుడు వత్తేసె? ఎవడు ఎలిగించె? ఎట్ల ఎలుగౌనె?" మళ్ళీ సందేహించె శంకడు.

"తిరునాళ్ళప్పుడు మీతాత కిరసనూనె నోట్లో వొంపుకుని, అగ్గి ఊదితే భలే భగ్గున మంట లేస్తది" సూరడి వైపు చూస్తూ అన్నాడు పుల్లడు. "ఈడ మీ

దప్పుల మోతలు!

అందరికీ చుక్క అందింది. చిందు మస్తు పడుతుంది. సూరడి తాత ఏకంగా కుడిచేత్తో సారా సీసా (కిరసనాయిలెందుకు?), ఎడం చేత్తో అగ్గి పట్టుకున్నాడు. అగ్గి చిన్నగా మండుతుంది. సీసా ఎత్తి గుటకేసి, బుగ్గల నిండుగా పుక్కిలిపట్టి, మంట పైకెత్తి ఊశాడు. సూర్యుడంతటి మంట సుళ్ళు తిరుగుతూ పైకి లేచింది.

"అదిగోరో.... సూర్యుడు" వెంటపడ్డరు పిల్లలు. ఊరేగింపు వీధులగుండా సాగిపోతుంది. అరుపులతో- ఈలలతో- ఆనందపు గంతులతో పిల్లల గుంపు సూరడి తాత వెంట సాగింది. సూరడి తాత నెమలిగా నాట్యం చేస్తూ సారా పుక్కిలిపట్టి ఊదేస్తున్నాడు. లుంగీలు చుట్టుకుంటూ అగ్గి ఆకాశం దిక్కు కేసి పోతూ ఉంది. 'హ..హ్హా.....హ్హో..' అంటూ పిల్లల అరుపులు.

ఎట్లయితేనేం తంతు అయిపోయింది.

ఇంటిముఖం పట్టారు. పిల్లలంతా సూరడి తాత చుట్టూ చేరారు.

“మీ తాత సూర్యుడం ట గా” అన్నారు పిల్లలు.

“ఔ..మాది సూర్యవంశం” అన్నాడు తాత తాగిన సారా తేపుతూ.

“ఈడ నువ్వు మంట ఊదినట్లు, ఆడ మీతాత ఊదుతడా” అడిగారు పిల్లలు.

“ఔనురా”

“తాతా, నువ్వు సారా తాగుతవు గదా! మీ సూర్యుడు తాత కూడా తాగుతడా?” అనుమానం తీరక అడిగాడు శంకడు.

“ఔ...రా మా తాతా తాగుతడు. అట్టిట్టా కాదు. కొన్ని కోట్ల సంవత్సరాలకు సరిపడా తాగిండు. అది అరక్కరోజూఅగ్గి ఊదుతడు”.

‘రోజూ నీలా తాగడా?’ శంకడు అడిగాడు.

నేను రోజూ ఏడ తాగుతాను. ఆడూ అంతే. నాకు తెలిసి ఆదు ఒక్కసారే తాగిండు”.

“ఏంది, సారానే” శంకడు అడిగిండు.

“కాదు. అంతకంటే గొప్పది. అమృతమంత గొప్పది”.

“సూర్యుడు మల్లెప్పుడు తాగుతాడు?”

“మళ్ళెప్పుడూ తాగనని నా మీద ఒట్టెట్టుకున్నాడు, అది తుదా నేను తాగుడు మొదలెట్టా, మొదట్లో ఆదు తాగిందే తాగా, కాని అది దొరక్క సార తాగుతున్న” నమ్మకంగా చెప్పాదు.

శంకడికి నమ్మిక కుదరలా. శంక తీరలా.

“అదెట్లుంటది”?

“ఔ... చాలా బాగుంటది. అదీ మనం పీల్చే గాలి కలిస్తే మనం తాగే నీరవుతది”.

“ఔ.... తాతా?” అనటం పిల్లల వంత య్యింది.

“ఔనురా... ఏమనుకుంటిరి?”

“అదేంటిదో చెప్పు తాతా”

“అది ఒకటుంది లేరా. మీకు తెల్వదు గాని”

“చెప్పు తాతా”

“అది అన్నిటికంటే తేలికైనది”

“బుడ్డిలో నూనె కంటెనా?”

“ఔ”

‘తాగె సారా కంటెనా?’

‘పీల్చెగాలి కంటెనా?”

“ఔ”

“అదేంటిది?”

“అది దీపంకు నూనె లాంటి ది. పొయ్యిలో కట్టెలాంటిది. అదుంటేనే మండేది. ఎలుగొచ్చేది. ఎండొచ్చేది. అదుంటేనే దీపాల్లో తారలు వెలిగేది.”

“దాని పేరు చెప్పు తాతా”

“చిన్నప్పుడు చదివా. పెద్దై మరిచా. దానికో పొడుపుకథ చెబుతా”

“ఐ పొడుపు కథ” అరిచారు పిల్లలు.

పేరు నాలుగు అక్షరాలు

మొదటి అక్షరం కలుపు

**“ఉడుతలా ఎగురు**
**దబ్బున దూకు**
**జబ్బులు రావు**
**నిండుగ బతుకు”**

“ఉదజని” అరిచారు పిల్లలు.

“ఔ....ఉదజని ఉన్నంత వరకే సూర్యుడు (నక్షత్రాలు) తారలు, మండుతాయి. ఎలుగుతాయి. లేకుంటే తుస్సున ఆరిపోతవి. ★

## భానుమతీ రామకృష్ణ

**(07-09-1925) - (24-12-2005)**



నటన, గానం, సంగీతం, రచన, నిర్మాణం, దర్శకత్వం మొ॥ కళారంగాలలో ప్రజ్ఞావంతురాలైన భానుమతిని శ్రీవెంకటేశ్వర,ఆంధ్రవిశ్వవిద్యాలయాలు డాక్టరేట్లుతో సత్కరించాయి. భారతప్రభుత్వం పద్మశ్రీ, తమిళనాడు ప్రభుత్వం కలైమామణి బిరుదు లిచ్చాయి. ‘అత్తగారి కథలు’ చిన్నకథల సంపుటికి రాష్ట్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు లభించిం. రఘుపతి వెంకయ్య అవార్డు, ఎన్టీఆర్ అవార్డు పొందిన ఈమె జాతీయ ఉత్తమ నటిగా మూడు సార్లు ఎన్నికయ్యారు. చిత్ర నిర్మాతై ‘భరణి పిక్చర్సు’ స్థాపించి ఎన్నో తెలుగు, తమిళ, హిందీ చిత్రాలు నిర్మించారు. ‘భరణి స్టూడియోస్’ నిర్మించారు. తమిళనాడు ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్స్‌పాల్‌గా పనిచేశారు. ప్రముఖ చిత్ర దర్శకుడు పి.రామకృష్ణ ఈమె భర్త.